జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కోసం
ఖమ్మం
శనివారం 26 అక్టోబర్ 2024



## ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ నందు గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి యత్నం




కల్లూరు అక్టోబర్ 25(ప్రజా జ్యోతి): పట్టణ కేంద్రంలోని మెయిన్ రోడ్డు నందు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ ఖాన్ ఖాన్ పేట బ్రాంచ్ నందు గుర్తు తెలియని వ్యక్తులు చోరికి ప్రయత్నించి విఫలం అయ్యారు.బ్రాంచ్ మేనేజర్ రవి కుమార్ సిసి ఫుటేజ్ ఆధారంగా తెలిపిన వివరాల ప్రకారం ఇద్దరు దొంగలు కలిసి బ్యాంక్ ఒక తాళం పగలగొట్టి ఇనప రాడ్డుతో గ్రిల్స్ వంచి చోరికి ప్రయత్నం చేయగా ప్రయత్నం విఫలం కాగా చోరీని విరమించుకొని అక్కడ నుండి పరారయినట్టు తెలియచేసారు.ధన నష్టం ఏమి జరగలేదని తెలిపారు.సీసీ ఫుటేజ్ ఆధారం గా దొంగ తనానికి వచ్చిన ఇద్దరు లో ఒకరు మహిళ,ఒకరు పురుషుడు గా గుర్తించినట్లు మేనేజర్ తెలియజేశారు.సీసీ ఫుటేజ్ ఆధారంగా స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసినట్లు ఆయన మీడియాకు తెలిపారు.

## అభివృద్ధి ఫలాలు
# ప్రతి ఒక్కరికి అందాలి




- రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ
- పర్యావరణాన్ని సంరక్షించడం మనందరి బాధ్యత
- ఖమ్మం బౌద్ధ స్థూపం అభివృద్ధితో పర్యాటకుల సంఖ్య పెరుగుతుంది
- ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎడ్యుకేషన్ టూర్ నిర్వహణను మెచ్చుకున్న గవర్నర్
- కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, ప్రముఖులు, కళాకారులు, రచయితలు, క్రీడాకారులతో ముఖాముఖి నిర్వహించిన గవర్నర్

6

## కలెక్టరేట్‌లో ఫోటో ఎగ్జిబిషన్, స్టాల్స్‌ను
# తిలకించిన రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఖమ్మం జిల్లాలోని పర్యాటక ప్రదేశాలపై, వివిధ శాఖల ద్వారా జిల్లాలో చేపట్టిన కార్యక్రమాలను వివరిస్తూ కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్, స్టాల్స్ ను రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ సందర్శించి తిలకించారు. శుక్రవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టరేట్ కు చేరుకొన్న తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కలెక్టరేట్ ఆవరణలో ఫోటో ఎక్జిబిషన్, స్టాల్స్ లను సందర్శించి తిలకించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ వివిధ శాఖల ద్వారా ఖమ్మం - మిగతా5లో



# అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయండి...మట్టా.





సత్తుపల్లి అక్టోబర్25 ప్రజా జ్యోతి. : పట్టణంలోని ప్రభుత్వ అభివృద్ధి పనులను,కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పట్టణంలోని తామరచెరువు ఫ్రీడం పార్క్, 100 పడకల ఆసుపత్రి, అంబేద్కర్ భవన నిర్మాణ పనులు, జేవియర్ కాలేజ్ రోడ్డు నిర్మాణ పనులు ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి,ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. తామరచెరువు ఫ్రీడం పార్క్ పనులు మొత్తం మళ్ళీ రీ మోడలింగ్ చేసి, ప్రజలు వినియోగించుకునే విధంగా ఏర్పాటు చేయాలని హెచ్చరించారు.100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి పరిశీలించి ప్రారంభానికి సిద్ధం చేయాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని,జనాభా అనారోగ్య బారిన పడుతున్నారని,వారికి మంచి సౌకర్యాలు అందించాలంటే ఆసుపత్రిని ప్రారంభ దశకు తీసుకురావాలని సూచించారు. నిర్మాణంలో ఉన్న అంబేద్కర్ భవనాన్ని పరిశీలించి,గదులు విశాలంగా పెట్టాలని మీటింగ్ కు సరిపోయే విధంగా ఉండాలని పలు సూచనలు సలహాలు అందజేశారు. పేద ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించాలంటే,అభివృద్ధి పనులు కుంటు పడవద్దని, చేపట్టిన నిర్మాణ పనులు పూర్తిచేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనందబాబు,కమల్ పాషా,మట్టా చెన్నారావు, మానుకోట ప్రసాద్,రఫీ, మౌలాలి,యూనిస్,గాదే చెన్నారావు, భీమిరెడ్డి సుబ్బారెడ్డి, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వరి పంటలను సందర్శించిన శాస్త్రవేత్తలు వ్యవసాయ శాఖ అధికారులు



## వైరా ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. కే. రవికుమార్





పాలేరు అక్టోబర్ 25 ప్రజా జ్యోతి : కృషి విజ్ఞాన కేంద్రం ,వైరా ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. కే. రవికుమార్, కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు బి. సరిత కూసుమంచి మండల వ్యవసాయ అధికారి ఆర్.వాణి ,వ్యవసాయ విస్తరణ అధికారి మానస కూసుమంచి మండలంలోని ఎర్రగడ్డ తండ గ్రామంలో వరి పంటను సందర్శించి రైతులకు తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు.వరి పొలాల్లో బ్యాక్టీరియా ఎండాకు తెగులు ఆశిస్తున్నట్లు గమనించడం జరిగింది.ఈ తెగులు లక్షణాలు గమనించిన వెంటనే పైపాటుగా నత్రజని ఎరువును వేయడం తాత్కాలికంగా నిలిపివేయాలనీ, ఈ తెగులు పూర్తిగా నివారించడానికి ఎలాంటి మందులు లేవు అని రైతులు గమనించాలనీ సూచించారు. ఈ తెగులు లక్షణాలు తొలిదశలో గమనించినట్లైతే కొంతవరకు వ్యాప్తిని నివారించడానికి ప్లాంటమైసిన్ లేదా పోషమైసిన్ 0.2 గ్రా లేదా అగ్రీమైసిన్ 0.4 గ్రా లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలనీ, అలాగే వరి పంట పూతదశలో ఉన్నప్పుడు కాపర్ శిలీంధ్రనాశినులను పిచికారి చేయరాదనీ తెలిపారు.ముఖ్యంగా ఈ తెగులు సమగ్ర యాజమాన్య చర్యలలో భాగంగా అఖరి దఫాగా పొటాష్ ఎరువును (15-20 కిలోలు/ ఎకరానికి) వర్షాలు తగ్గిన తర్వాత వేయాలనీ,పొలంలో పాత నీరు తీసి కొత్తనీరు పెట్టడం చేపట్టాలనీ సూచించారు.అలాగే వరిలో కంకి నల్లి ఆశిస్తున్నట్లు గమనించడం జరిగింది, నివారణకు స్పైరోమిసిఫెన్ 1 మీ.లి లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలనీ తెలిపారు. కొన్ని పొల్లలో మానిపండు తెగలు కూడా ఆశిస్తున్నట్లు గమనించడం జరిగింది, నివారణకు ప్రోపికొనజోల్ 1 మి.లి, లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలనీ వారు సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మసీద్ అధ్యక్షుడిగా ఘన విజయం సాధించిన సదర్ నాయబ్ రసూల్.





## ప్రత్యర్థి అభ్యర్థిపై ఘన విజయం.

సత్తుపల్లి అక్టోబర్25 ప్రజా జ్యోతి. : పట్టణంలోని ప్రముఖ గ్రాండ్ ఫర్నిచర్ అధినేత మౌలాలి తమ్ముడు ఆయన రసూల్ పట్టణంలోని మక్కా,జామే మసీదుల అధ్యక్షులు బరిలో ఉన్నాడు. ఎన్నో నెలల నుండి ఉత్కంఠంగా మారిన మసీదు అధ్యక్షుల పోటీ శుక్రవారంతో ముగిసింది. మసీదులో సుమారు 500 మంది అభ్యర్థులు ఉండగా పోటీలో రసూల్,రఫీ ఉండటంతో ఎలక్షన్ నిర్వహించారు. ఈ నిర్వహణలో రఫీ వైపు 100 మంది ముస్లింలు వెళ్ళగా, రసూల్ వైపు 400 మంది ముస్లింలు వెళ్లడంతో రసూల్ ఘనవిజయాన్ని చేజెక్కించుకున్నారు. ఎన్నో నెలల నుండి ఈ విషయంపై వాయిదా పడుతూ, రావడంతో శుక్రవారం ప్రశాంతంగా అధ్యక్ష పదవి ఎన్నిక ముగిసింది. నూతనంగా ఎన్నికైన రసూల్ మాట్లాడుతూ అందరూ కలిసి ఇంత మెజారిటీ ఇచ్చి నాపై బాధ్యత పెట్టినందుకు నా వంతు కృషిగా ముస్లింల అభివృద్ధికి,మసీదుల అభివృద్ధికి పెద్దల సలహాలతో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా జనరల్ సెక్రటరీగా బజాజ్ షోరూం అధినేత కమల్ పాషా లు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ముస్లిం పెద్దలు వారిని ఘనంగా అభినందించారు.

# మాదిగల ధర్మ యుద్ధానికి బయలుదేరిన నాయకన్ గూడెం యువకులు



పాలేరు అక్టోబర్ 25 ప్రజా జ్యోతి: ఖమ్మంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మాదిగ ధర్మ యుద్ధ మహాసభకు పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండలంలోని నాయకన్ గూడెం గ్రామం నుంచి యువకులు ఎస్సీ వర్గీకరణ చేయాలని సుప్రీంకోర్టు ఆగస్టు 1 తీర్పు ఇవ్వగానే అసెంబ్లీ సాక్షిగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్గీకరణ చేసే మొట్టమొదటి రాష్ట్రంగా తెలంగాణ ఉంటుందని మాటలు చెప్పి వర్గీకరణ చేయకుండానే ఉద్యోగాల భర్తీ చేయడం వల్ల మాదిగలకు మాదిగ ఉపకులాలకు అన్యాయం జరుగుతున్నందున రేవంత్ రెడ్డి పై మందకృష్ణ మాదిగ వర్గీకరణ చేయకుంటే ప్రభుత్వంపై యుద్ధం ప్రకటించిన సందర్భంగా ఖమ్మం లో ఏర్పాటుచేసిన ధర్మ యుద్ధ మహాసభకు నాయకన్ గూడెం నుంచి యువకులు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో వినయ్, వెంకటేష్, రవీందర్, ఉదయ్ ,అన్వేష్, నాని ఇతరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి ఆర్టీసీ బస్టాండ్ లో గ్రాండ్ హెల్త్ చాలెంజ్-ఎస్ ఆవిష్కరణ.



సత్తుపల్లి రూరల్, అక్టోబర్ 25:(ప్రజా జ్యోతి) సత్తుపల్లి పట్టణంలోని ఆర్టీసీ డిపోలో విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగుల జీవిత భాగస్వాముల ఆరోగ్య పరీక్షల నిమిత్తం ఏర్పాటుచేసిన "గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ – స్" కార్యక్రమాన్ని సత్తుపల్లి డిపో మేనేజర్ యూ.రాజ్యలక్ష్మి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగుల ఆరోగ్య భద్రతతో పాటు ఆర్టీసీలో విధులు నిర్వర్తిసున్న ఉద్యోగుల జీవిత భాగస్వామి ఆరోగ్యం కూడా ముఖ్యమనే భావనతో సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వి.సి.సజ్జనార్ ఆదేశానుసారం ఉద్యోగుల జీవిత భాగస్వాములకు ఆరోగ్య పరీక్షలు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ పరీక్షలు ఈనెల 25, 26 తేదీలతో పాటు 28 ,29 తేదీలలో సత్తుపల్లి ఆర్టీసీ డిపోలో నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. మనిషి జీవిత కాలంలో ఆరోగ్యమే మహాభాగ్యం కనుక ఈ సదా అవకాశాన్ని సంస్థ ఉద్యోగుల జీవిత భాగస్వాములు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## రైతుల శ్రేయస్సు ఎమ్మెల్యే మట్టా రాగమయి ఆశయం



### ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ దేవి

కల్లూరు అక్టోబర్ 25(ప్రజా జ్యోతి) : రాష్ట్రానికి రైతు ఎన్నుముక రైతుల శ్రేయస్సే సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ ఆశయమని కల్లూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి అన్నారు.శుక్రవారం కల్లూరు మండల పరిధిలోని కప్పల బంధం,గ్రామ పంచాయతీలో ఉన్న రైతులు కోరిక మేరకు నాగార్జునసాగర్ కట్టపై ఉన్న విశాలమైన ప్రాంగణాన్ని జంగిలిని తొలగించి రైతులు పండించిన ధాన్యాన్ని ఆరబెట్టేందుకు అనుమతిస్తూ రైతులు తమ పండించిన పంటకు ఎటువంటి భంగం కలగకుండా సకాలంలో ఆరబెట్టేందుకు అనుమతి ఇవ్వటం ఎంతో అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ నాయకులు భాగం ప్రభాకర్ చౌదరి అన్నారు.కాల్వ కట్టపై జంగిలిని తొలగించి వానర్ల బెడదను తొలగించేందుకే సమాంతరంగా సాగర్ కట్టను బలిష్టపరిచి రైతులు పండించిన వరి పంట పత్తి మరియు ఇతర పంటలు ఆరబెట్టేందుకు అనుకూలంగా చేసిన ఏకైక తొలి ఎమ్మెల్యే సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్ట రాఘమయి దయానంద్ అని కప్పల బంధం గ్రామ రైతుల ఆశయాన్ని సిద్ధపరిచి వెంటనే అనుమతి ఇవ్వటం చాలా సంతోషమని కప్పల బంధం రైతులు వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీరవల్లి మాధవరావు,జాస్తి వెంకటేశ్వరరావు,కల్లూరు మండల కాంగ్రెస్ యువత అధ్యక్షులు నరసింహారావు,మాజీ ఎంపీటీసీ గోపిరెడ్డి,మట్ట రామకృష్ణ,జిల్లేళ్ల కృష్ణారెడ్డి,పెద్ద బోయిన శ్రీనివాసరావు,కర్నాటి పిచ్చిరెడ్డి,శీలం నాగిరెడ్డి,గుర్రాల నర్సిరెడ్డి, తెల్లూరి లాలయ్య,కర్నాటి నర్సిరెడ్డి,తల్లపురెడ్డి రత్నాలరెడ్డి,గోసు వెంకటకృష్ణ,ముత్యాల కృష్ణారెడ్డి,కర్నాటి శంకర్ రెడ్డి పాల్గొన్నారు.

# నేడు ముత్యాల గూడెం గ్రామంలో సిపిఎం 10వ,మండల మహాసభ.

### హాజరుకానున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు.

### ప్రతినిధులుగా 230 మంది హాజరు.

### విలేకరుల సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి యడవల్లి రమణారెడ్డి.




పాలేరు అక్టోబర్ 25 ప్రజా జ్యోతి : నేడు మండలంలోని ముత్యాల గూడెం గ్రామంలో సిపిఎం 10వ, మండల మహాసభ జరగనుందని ఈ మహాసభ కు ముఖ్య అతిథిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు హాజరవుతున్నట్లు ఆ పార్టీ మండల కార్యదర్శి యడవల్లి రమణారెడ్డి తెలియజేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని యడవల్లి పద్మా రెడ్డి భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 28 గ్రామశాఖ మహాసభలు ఘనంగా జరుపుకున్నామని,నేడు మండలంలోని ముత్యాల గూడెం గ్రామంలో జరిగే 10వ మండల మహాసభకు ఆ గ్రామశాఖ ఆధ్వర్యంలోఏర్పాట్లన్నీ పూర్తి అయినట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి మండల వ్యాప్తంగా 230 మంది ప్రతినిధులు హాజరవుతున్నారని తెలియజేశారు.ఈ మహాసభకు ముఖ్య అతిథిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు హాజరవుతున్నారని,అతిథులుగా సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, చింతలచెరువు కోటేశ్వరరావు, పాలేరు డివిజన్ ఇంచార్జీ బండి రమేష్, మండల ఇంచార్జీ బుగ్గ వీటి సరళ,పాల్గొంటున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు శీలం గురుమూర్తి, తోటకూరి రాజు తదితరులు పాల్గొన్నారు.


# యస్.బి.ఐ.టి. లో ముగిసిన ఐదు రోజుల కమ్యూనికేషన్ & సాఫ్ట్ స్కిల్స్ శిక్షణ కార్యక్రమం




ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : ఉద్యోగ సాధనలో విద్యతోపాటు కమ్యూనికేషన్ అండ్ సాఫ్ట్ స్కిల్స్ ప్రాముఖ్యమని యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలతో పాటు కమ్యూనికేషన్ అండ్ సాఫ్ట్ స్కిల్స్ పై కూడా పట్టు సాధించాలని తద్వారా అత్యధిక ప్లేస్మెంట్స్ పొందగలరని వారు తెలిపారు.గత ఐదు రోజులుగా విద్యార్థులకు ఎఫెక్టివ్ కమ్యూనికేషన్ స్కిల్స్ పై అవగాహన కల్పిస్తున్నట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి తెలిపారు. గ్రూప్ డిస్కషన్స్, రీడింగ్ స్కిల్స్, రైటింగ్ స్కిల్స్, సెల్ఫ్ ఇంట్రోడక్షన్ మరియు ఇంటర్వ్యూస్కిల్స్ పై అవగాహన కల్పించినట్లు తెలిపారు. బహుళజాతి కంపెనీలలో, క్లైంట్స్తో సంభాషించుటలో భావవ్యక్తీకరణ కీలకమని తెలిపారు.వివిధ బహుళజాతి కంపెనీ ఉద్యోగులకు శిక్షణను ఇచ్చిన అనుభవం కలిగిన ట్రైనర్ ఆతోషిరాయ్ ద్వారా తమ విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్ పై శిక్షణ కల్పించామని, తద్వారా తమ విద్యార్థులలోని ఇన్ఫిరియారిటీ ని తగ్గించగలిగామని కళాశాల ప్రిన్సిపల్ డాఎం జి. రాజ్ కుమార్ తెలిపారు. గ్రూప్ గా ఉన్నప్పుడు అందరిలో తమ భావాన్ని వ్యక్తీకరించడం, స్టేజ్ ఫియర్ని ఎదుర్కోవడం వంటి కీలక అంశాలపై విద్యార్థులచే ప్రెజెంటేషన్ ఇప్పంచామని వారు తెలిపారు. అనంతరం ట్రైనర్ ఆతోషిరాయ్ను ని సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్, డా? యన్. శ్రీనివాసరావు, డా? కె. అమిత్ బంధాజ్, డా? జె. రవీంద్రబాబు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# శీనన్న జన్మదినోత్సవం రోజున సేవా కార్యక్రమాలు చేపట్టండి...!

### ఉమ్మడి జిల్లాల్లోని పొంగులేటి అభిమానులకు దయాకర్ రెడ్డి పిలుపు




ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : మన ప్రియతమ నాయకులు... ఉమ్మడి ఖమ్మంజిల్లా ముద్దుబిడ్డ... బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి... తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శీనన్న జన్మదినోత్సవం ఈనెల 28న సోమవారం పురస్కరించుకుని ఉమ్మడి ఖమ్మంజిల్లావ్యాప్తంగా సేవా కార్యక్రమాలను చేపట్టాలని పొంగులేటి అభిమానులకు క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆయా నియోజకవర్గాల కేంద్రాల్లో రక్తదాన శిబిరాలు, అనాథ, వృద్ధాశ్రమాల్లో అన్నదాన కార్యక్రమాలు, పేద విద్యార్థులకు నోటుపుస్తకాల పంపిణీ లాంటి సేవా కార్యక్రమాలను చేపట్టాలన్నారు. ఉమ్మడి ఖమ్మంజిల్లా వ్యాప్తంగా ఉన్న పొంగులేటి అభిమానులందరూ ఆయా సేవా కార్యక్రమాల్లో నిమగ్నమవ్వాలని దయాకర్ రెడ్డి కోరారు.

# ఖమ్మం కమిషనరేట్ లో ప్రాంతీయ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ: పోలీస్ కమిషనర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : ప్రాంతీయ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ ఖమ్మం కమిషనరేట్లో అందుబాటులోకి వచ్చిందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. నేర న్యాయ వ్యవస్థ నిర్వహణలో విశ్వసనీయమైన శాస్త్రీయ సేవలను అందిస్తూ.. శాస్త్రీయ పరిశోధన రంగంలో స్థిరమైన పురోగతిని సాధిస్తున్న ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ ని ఖమ్మం జిల్లాతో పాటు భద్రాద్రి కొత్తగూడెం, మాహబుబాబాద్, సూర్యాపేట జిల్లాలకు అందుబాటులో వుండేవిధంగా నగరంలోని జూబ్లీ పురా, ఎస్బీఐ బ్యాంక్ ఎదురుగా వున్న ప్రభుత్వ భవనంలో (%ాశ్రీం ణూాా శీటటఅఎవ%) ప్రాంతీయ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ ఏర్పాటు చేశారని తెలిపారు. ఇకపై ఈ నాలుగు జిల్లాలకు సంబంధించిన ఫోరెన్సిక్ సైన్స్ లేబోరేటరీ సేవలు అందుబాటులో వుంటాయని తెలిపారు. హత్య, మానభంగం, దోపిడీ కేసుల్లో అనుమానాస్పద పరిస్థితుల్లో మరణం సంభవించిన మరణ కారణం తెలుసుకోవడం నేర దర్యాప్తులో అతి ముఖ్యమైన అంశమని, ఇలాంటి కేసుల్లో వైద్యాధికారి శవాన్ని పరీక్షించి, కడుపులోని భాగాలు రక్తం, మెదడు, ఊపిరితిత్తులు, మూత్రపిండాలు మొదలగు శరీర భాగాలు తీసి గతంలో వరంగల్ జిల్లా ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటరీకి పంపి వాటిని పరీక్షించేవారని, ఇప్పుడు ఖమ్మం ప్రాంతీయ ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటరీ విభాగంలో పనిచేసే నిపుణులు శాస్త్రీయ విజ్ఞానంతో పరీక్షించడం జరుగుతుందని తెలిపారు. కాబట్టి నాలుగు జిల్లాల పోలీస్ అధికారులు ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటరీ సేవలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.




# మృతుల కుటుంబాలను పరామర్శించిన మట్టా దయానంద్.





సత్తుపల్లి రూరల్, అక్టోబర్ 25: (ప్రజా జ్యోతి) నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో మృతి చెందిన కుటుంబాలను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయ్ కుమార్ సందర్శించారు. సింగరేణి సంస్థలో విధులు నిర్వర్తిస్తూ అనారోగ్య కారణాలవల్ల హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో మృతి చెందిన రేజర్ల గ్రామవాసి గోవర్ధన్ రెడ్డి మృతదేహాన్ని, కిష్టారం గ్రామానికి చెందిన స్థానిక వెంకయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. దీనిలో భాగంగా మట్టా దయానంద్ తో మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ నందు గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి యత్నం




కల్లూరు అక్టోబర్ 25(ప్రజా జ్యోతి): పట్టణ కేంద్రంలోని మెయిన్ రోడ్డు నందు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ ఖాన్ ఖాన్ పేట బ్రాంచ్ నందు గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి ప్రయత్నించి విఫలం అయ్యారు.బ్రాంచ్ మేనేజర్ రవి కుమార్ సిసి పుటేజ్ ఆధారంగా తెలిపిన వివరాల ప్రకారం ఇద్దరు దొంగలు కలిసి బ్యాంక్ ఒక తాళం పగలగొట్టి ఇనప రాడ్డుతో గ్రిల్స్ వంచి చోరీకి ప్రయత్నం చేయగా ప్రయత్నం విఫలం కాగా చోరీని విరమించుకొని అక్కడ నుండి పరారయినట్టు తెలియచేసారు.ధన నష్టం ఏమి జరగలేదని తెలిపారు.సీసీ పుటేజ్ ఆధారం గా దొంగ తనానికి వచ్చిన ఇద్దరు లో ఒకరు మహిళ,ఒకరు పురుషుడు గా గుర్తించినట్లు మేనేజర్ తెలియజేశారు.సీసీ పుటేజ్ ఆధారంగా స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసినట్లు ఆయన మీడియాకు తెలిపారు.

## ప్రభావిత ప్రాంతాల్లో సింగరేణి ఆర్.ఓ ప్లాంట్లు పునరుద్దీకరణ.



సత్తుపల్లి రూరల్, అక్టోబర్ 25: (ప్రజా జ్యోతి) మండల పరిధిలోని సింగరేణి ప్రభావిత ప్రాంతాలైన వెంగళరావు నగర్, ఎన్టీఆర్ నగర్ కాలనీ లో సింగరేణి యాజమాన్యం ఏర్పాటు చేసిన త్రాగునీటి ప్లాంట్ శిధిలావస్థకు చేరడంతో స్థానిక కాలనీవాసులు సింగరేణి యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లారు. సింగరేణి భూ నిర్వాసితులను ఇబ్బందులకు గురి చేస్తే సహించబోనని తెలిపిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఆదేశాల మేరకు, స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ చొరవతో, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలోమ్ రాజు సూచనతో జె.వి.ఆర్ ఓ.సి ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహ్లాద్ సుమారు లక్షల 30 వేల రూపాయలతో ఆర్.ఓ ప్లాంట్ పునరుద్దీకరించి స్థానిక వార్డు కౌన్సిలర్లకు అప్పగించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు హర్షణ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ ఆఫీసర్ దేవదాసు, వార్డు కౌన్సిలర్ నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

# 28న వరంగల్ క్రాస్ రోడ్ లో మెగా రక్తదాన శిబిరం

పొంగులేటి శీనన్న జన్మదినం సందర్భంగా ఏర్పాటు

కాంగ్రెస్ పార్టీ పాలేరు యువజన విభాగం ఆధ్వర్యంలో నిర్వహణ

వివరాలు వెల్లడించిన నియోజకవర్గ ఉపాధ్యక్షుడు సురేష్ నాయక్



పాలేరు అక్టోబర్ 25 ప్రజా జ్యోతి : ఖమ్మంజిల్లా ముద్దుబిడ్డ బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శీనన్న జన్మదినోత్సవం పురస్కరించుకొని ఈ నెల 28న సోమవారం క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పిలుపు మేరకు ఖమ్మం రూరల్ మండలం వరంగల్ క్రాస్ రోడ్ లో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని కాంగ్రెస్ పార్టీ పాలేరు నియోజకవర్గ యువజన విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గ ఉపాధ్యక్షుడు భూక్య సురేష్ నాయక్ తెలిపారు. ఉదయం 10 గంటలకు కేక్ కట్టింగ్ అనంతరం శిబిరం ప్రారంభం అవుతుందన్నారు. ముఖ్యఅతిథిగా తుంబూరు దయాకర్ రెడ్డి హాజరవుతారని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి శీనన్న అభిమానులు అధిక సంఖ్యలో హాజరై మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని సురేష్ నాయక్ కోరారు.

# డంపింగ్ యార్డ్ లో మొక్కలు నాటిన మున్సిపల్ సిబ్బంది





ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : డంపింగ్ యార్డ్ లో పేరుకుపోయిన లెగిసి వేస్ట్ ను బయోమైనింగ్ రూపంలో తొలగించి డంపింగ్ యార్డ్ కి ముందుగా ఉన్నటువంటి 7 ఎకరాలను చదును చేసి దాన్ని మియా వాకి ఫారెస్ట్ ప్లాంటేషన్ కి అణువుగా తయారుచేసి మొక్కలు నాటడం జరుగుతుంది ఇందుకోసం 7 ఎకరాల గాను 12 వేల నుంచి 15 వేల మొక్కలను నాటే కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు మియావాకి ఫారెస్ట్ సంబంధించి 1000 మొక్కలు నాటడం జరిగినది గతంలో ఉన్నటువంటి 80 వేల టన్నుల చెత్తను బయోమైనింగ్ రూపంలో ఇక్కడ నుంచి తొలగించి బయోమైనింగ్ చేసి, ఉన్న ప్లేస్ లో మొక్కలు వేసి ఈ ప్రదేశాన్ని స్వచ్ఛదనంగా, పచ్చదనంగా మార్చడం జరుగుతుందని కమిషనర్ తెలియజేశారు.

# బెటాలియన్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమం.




సత్తుపల్లి అక్టోబర్25 ప్రజా జ్యోతి.: మండల పరిధిలోని గంగారంలో 15 బెటాలియన్ లో ఫ్లాగ్ డే సందర్భంగా ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కమాండెంట్ పి జె పి సి చటర్జీ హాజరయ్యారు. ఈ సందర్భంగా బెటాలియన్ లో ఉన్న అత్యాధునిక ఆయుధాలను,తుపాకులను స్కూలు విద్యార్థులకు సందర్శనార్థం ఉంచి,వాటి సామర్థ్యాలను,పని తీరును వివరించారు. ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ నేటి సమాజంలో పిల్లలకు అన్ని రకాల తుపాకుల పైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినామని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బెటాలియన్ కమాండెంట్ ఎస్టీ రంగారెడ్డి,డిఏవి స్కూల్, గంగారం, విశ్వశాంతి స్కూల్ విద్యార్థులు,యాజమాన్యం, బెటాలియన్,అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టరేట్ లో ఫోటో ఎగ్జిబిషన్, స్టాల్స్ ను తిలకించిన రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

-మొదటిపేజీ తరువాయి

జిల్లాలో అమలు చేస్తున్న కార్యక్రమాలను రాష్ట్ర గవర్నర్ కు వివరించారు. పర్యాటక ప్రదేశాలపై సమాచార శాఖ, జిల్లా పర్యాటక శాఖ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ గవర్నర్ పరిశీలించారు. జిల్లాలోని జాఫర్ బావి, ఖమ్మం ఖిల్లా, లకారం లేక్ సస్పెన్షన్ బ్రిడ్జి, వైరా లేక్, పాలేరు రిజర్వాయర్, బోటింగ్,నేలకొండపల్లి లోని బుద్ధ స్తూపం, జమలాపురం వేంకటేశ్వర స్వామి టెంపుల్, కూసుమంచి శివాలయం, కనకగిరి రిజర్వ్ ఫారెస్ట్ మొదలగు పర్యాటక ప్రదేశాల వివరాలను కలెక్టర్ వివరించారు.

వ్యవసాయ శాఖ ద్వారా ఏర్పాటు చేసిన స్టాల్ లో పంట రుణమాఫీ, డ్రం సీడర్ పద్ధతిలో వరి సాగు, సేంద్రీయ వ్యవసాయం, హెల్త్ బెనిఫిట్స్ ఆఫ్ మిల్లెట్స్, ఆయిల్ పామ్ మొక్కల పెంపకం, రైతులకు కలిగే ప్రయోజనాలు తెలుపుతూ ప్రదర్శించిన వాటిని గవర్నర్ పరిశీలించి అభినందించారు.

గాంధీనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల వొకేషనల్ ట్రైనింగ్ శిక్షకులు, విద్యార్థినిలు తయారు చేసిన చేతి వృత్తులను, ఇందిరా మహిళా శక్తి వారి చాగంటి లావణ్య మిల్లెట్ స్నాక్స్, సంచార విజ్ఞాన శాస్త్ర ప్రయోగ శాల ప్రదర్శనను గవర్నర్ పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, డిఎఫ్ఓ సిద్దార్థ్ విక్రమ్ సింగ్, డిఆర్డీవో సన్యాసయ్య, డిఇఒ సోమశేఖర శర్మ, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ట్రైనీ ఐఏఎస్, ఐపీఎస్ పర్యటన విజయవంతం

**కేంద్ర, రాష్ట్ర పథకాల అమలు తీరు పరిశీలన**
**గ్రామీణ ప్రజల జీవన విధానం, సమస్యలపై అధ్యయనం**
**ఫొటోలు, వీడియోలతో డాక్యుమెంట్**
**అనేక విషయాలు తెలుసుకున్నామన్నా శిక్షణ సివిల్ సర్వెంట్లు**




తిరుమలాయపాలెం, అక్టోబర్ 25, ప్రజా జ్యోతి : తిరుమలాయపాలెం మండలంలో ట్రైనీ ఐఏఎస్, ఐపీఎస్ ల బృందాల పర్యటన విజయవంతమైంది, ఐదు రోజుల పాటు జరిగిన ఈ పర్యటన శుక్రవారం విజయవంతంగా ముగిసింది. సభ్యులు క్షేత్రస్థాయికి వెళ్లి ప్రభుత్వ పథకాల అమలు తీరుపై ఆరాతీశారు. గ్రామీణ ప్రజలతో మమేకమై వారి జీవన విధానం, సంస్కృతీ సాంప్రదాయాలపై అధ్యయనం చేశారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. శిక్షణ సివిల్ సర్వెంట్లు ఎదుర్కొన్న అనుభవాలు, విశేషాలతో డాక్యుమెంటరీని రూపొందించారు. గ్రామీణ ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి వారి సంస్కృతులు, ఆచార వ్యవహారాలు, గ్రామీణ జీవన విధానం, జీవనోపాధి, గిరిజనులు, ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలైన రైతుబంధు, రైతు రుణమాఫీ, ఆసరా పింఛన్, కల్యాణ లక్ష్మి, షాదీముబారక్, బియ్యంపై రాయితీ, గొర్రెల పంపిణీ, పోడు భూముల పట్టాలు, రైతుబీమా, విద్యుత్ రాయితీతో పాటు పలు అంశాలు, అలాగే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు, గ్రామాల్లో పర్యటిస్తూ అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, హాస్టళ్లు, పాఠశాల తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి జవాబులు రాబట్టారు. గ్రామాల్లో పల్లె ప్రగతిలో చేపట్టిన వైకుంఠధామం, సీసీ రోడ్లు, ఇంకుడు గుంతలు, మరుగుదొడ్లు, హరితహారంలోని మొక్కలు, పల్లె పార్కులు, గ్రీన్ యార్డును పరిశీలించారు. వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లి ఆదివాసులు పండించే పంటలను పరిశీలించి వారు చేసే వ్యవసాయ విధానాన్ని ఫొటోలు, వీడియోలు తీసుకొని డాక్యుమెంట్ చేసి భద్రపరుచుకున్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించి అధ్యయనం చేయడంతో తమకు భవిష్యత్‌లో చాలా ఉపయోగపడుతుందని వివిధ రాష్ట్రాల శిక్షణ సివిల్ సర్వీసెస్ అధికారుల బృందం సభ్యులు చెబుతున్నారు. ఆదివాసీ జీవన విధానం ప్రభుత్వ పథకాల అమలు అంశాలపై వారి అభిప్రాయాలను 'ప్రజా జ్యోతి' తో పంచుకున్నారు చివరి రోజు అయిన శుక్రవారం మండల కేంద్రంలో విస్తృతంగా పర్యటించారు. శుక్రవారం నాడు తిరుమలాయపాలెం మండలం నందు శిక్షణ నిమిత్తం వచ్చిన ఐ.ఏ.యస్. ఐ.పి.యస్. బ్రుందం కు శిక్షణ ఆఖరి రోజు కావడంతో ఇస్లావత్ తండా గ్రామపంచాయతీ నందు వారికి వీడ్కోలు ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని రైతువేదిక, ప్రభుత్వ ఆసుపత్రి, కె.జి.బి.వి. మహిళల విద్యాలయం, తహశీల్దార్ కార్యాలయం, పోలీసు స్టేషన్, యం.పి.డి.ఓ. కార్యాలయం లను సందర్శించారు. కె.జి.బి.వి. పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కేంద్రానికి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పి.రామక్రిష్ణ, యం.పి.ఓ. పి.సూర్యనారాయణ, వ్యవసాయ అధికారి సీతారాంరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ కె నరసింహారావు, వైద్య విధాన పరిషత్ సూపర్ డెంట్ కృప ఉషశ్రీ, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు ఆర్ వీరయ్య, లహరి, ఇ జి యస్ ఏపిఓ కె నరసింహారావు, ఐసీడీఎస్ ఏ సి డి పి ఓ ఉషారాణి, యం పి డి ఓ కార్యాలయం పర్యవేక్షకులు శ్రీమతి యం యస్ యస్ శారద, కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ రమా కుమారి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా పోలీస్ అమరవీరుల వారోత్సవాలు



**కరీంనగర్ :** కమిషనరేట్ పోలీసు హెడ్ క్వార్టర్స్ నుండి సైకిల్ ర్యాలీ ప్రారంభించిన కరీంనగర్ పోలీసు కమిషనర్ అభిషేక్ మొహంతి పోలీసు అమరవీరుల సంస్మరణార్థం సైకిల్ ర్యాలీ నిర్వహించిన కరీంనగర్ పోలీసులు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా శుక్రవారంనాడు కరీంనగర్ పోలీసు కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్ నుండి సైకిల్ ర్యాలీ కార్యక్రమం నిర్వహించామని కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి తెలిపారు. విధి నిర్వహణలో ప్రాణాలను కోల్పోయిన పోలీసు అమరవీరులను స్మరిస్తూ, సమాజంలో శాంతిభద్రతల స్థాపనకు పోలీసులు చేస్తున్న కృషిపట్ల ప్రజలకు అవగాహన కలిగే విధంగా ఈ సైకిల్ ర్యాలీ ఉపయోగపడు తుందని భావిస్తున్నామన్నారు. కమిషనరేట్ లోని అన్ని విభాగాలకు చెందిన పోలీసు అధికారులతో పాటు నగరం లోని పలువురు సభ్యులు పెద్దసంఖ్యలో ఈ ర్యాలీలో పాల్గొన్నారన్నారు. పోలీస్ హెడక్వార్టర్స్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ బస్ స్టాండ్ ఇన్ గేట్, ఇందిరా చౌక్, రాంనగర్ పాత లేబర్ అడ్డా మీదుగా, శివ థియేటర్ జంక్షన్, కెమిస్ట్రీ భవన్ మీదుగా, కోర్టు చౌరస్తా, మంచిర్యాల చౌరస్తా, గాంధీ చౌరస్తా, టవర్ సర్కిల్, శాస్త్రి రోడ్, త్రీ టౌన్ మీదుగా కమాన్ చౌరస్తా, వన్ టౌన్ పోలీసు స్టేషన్ తిరిగి బస్ స్టాండ్ మీదుగా పోలీసు హెడ్ క్వార్టర్స్ వద్ద ముగిసింది.

ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఏ ఆర్, అనోక్ జయ్ కుమార్ లతో పాటు ఏసీపీలు విజయ్ కుమార్ , మాధవి , నరేందర్ , వెంకటరమణ, కమిషనరేట్ లోని ఇన్స్పెక్టర్లు కోటేశ్వర్ , విజయకుమార్, జాన్ రెడ్డి, స్వామి , ప్రకాష్ గౌడ్ , రిజర్వు ఇన్స్పెక్టర్లు రజినీకాంత్, కుమార స్వామి, జానీమియా , శ్రీధర్ రెడ్డి, సురేష్ మరియు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి ఫలాలు ప్రతి ఒక్కరికి అందాలి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ ఫలాలు సమాజంలోని ప్రతి ఒక్కరికి అందాలని, ప్రతి ఒక్కరూ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ తెలిపారు.

శుక్రవారం రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఖమ్మం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి జిల్లా అధికారులు, ప్రముఖులు, కళాకారులు రచయితలు, క్రీడాకారులతో ముఖాముఖి నిర్వహించారు.

ఖమ్మం జిల్లా ప్రాముఖ్యం, సంస్కృతి, సంప్రదాయాలు, వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వివరాలను కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాష్ట్ర గవర్నర్ కు తెలియజేశారు.

ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ, పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య లాగే తాను పర్యావరణ వేత్తగా తన కెరియర్ ను ప్రారంభించానని, ప్రకృతి దైవంతో సమానమనే భావన మన అందరిలో ఉండాలని, ధర్మో రక్షితః రక్షితః నినాదం ప్రకారం పర్యావరణాన్ని రక్షించడం మనందరి బాధ్యత అని అన్నారు.

ఖమ్మం జిల్లాలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలు తీరు బాగుందని ప్రశంసించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో న్యూట్రిషన్ గార్డెన్ ఏర్పాటు చేయడం చాలా బాగుందని, కొత్తగూడెం జిల్లాలో పాఠశాలల్లో మెడిసినల్ మొక్కలు పెంచుతున్నారని, ఖమ్మం జిల్లాలోను ఇది అమలు చేయాలని గవర్నర్ సూచించారు. జిల్లాలోని ప్రతి ఇంటిలో మొక్కలు పెంచాలని, చెట్లు మన జీవనానికి ఎంతగానో దోహదపడతాయని అన్నారు.

ఖమ్మం జిల్లా పర్యాటకంగా అభివృద్ధి చెందేందుకు ఎంతో అవకాశం ఉందని, సార్ నాథ్ లాగా బౌద్ధ స్థూపం అభివృద్ధి కావాలని, అనేక మంది పర్యాటకులు జిల్లాకు రావాలని గవర్నర్ ఆకాంక్షించారు. ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ఏర్పాటు చేసిన ఎడ్యుకేషనల్ టూర్ చాలా బాగున్నాయని, క్షేత్రస్థాయి పర్యటనలతో పిల్లలు పాఠ్య పుస్తకాల కంటే మెరుగ్గా నేర్చుకుంటారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పిల్లల ఎడ్యుకేషన్ టూర్ నిర్వహించాలని గవర్నర్ సూచించారు.

డబ్బుతో మాత్రమే అభివృద్ధి సాధ్యం కాదని, సమయం, మంచి విజన్, చిత్తశుద్ధి అవసరమని అన్నారు. ఖమ్మం జిల్లాలో అనేక పురావస్తు శాఖ ప్రదేశాలు, దేవాలయాలు, స్టెప్ వెల్స్ ఉన్నాయని అన్నారు.

ప్రకృతి నుండి వచ్చే భారీ వర్షాలు, విపత్తులను మనం ఎవరం ఆపలేమని, విపత్తుల సమయంలో ప్రాణ నష్టం తక్కువగా జరిగే విధంగా, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలకు చేపట్టిన పునరావాస చర్యలు, ప్రజలకు పరిహారం సకాలంలో అందజేసి ఆదుకున్న విధానం అభినందనీయమని గవర్నర్ కొనియాడారు.

వరదలు వంటి విపత్తు సమయాలలో ప్రజలు ఆధార్ కార్డు, పాన్ కార్డు, చదువుకు సంబంధించిన సర్టిఫికెట్లు కోల్పోతారని, వాటిని ప్రజలకు త్వరగా అందించేందుకు ప్రత్యేకంగా క్యాంప్ లు నిర్వహించడం పట్ల కలెక్టర్ ను గవర్నర్ అభినందించారు.

ఖమ్మం జిల్లాను దారిద్ర్య రేఖ నుంచి పైకి తీసుకొచ్చే లక్ష్యంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు, రచయితలు, కళాకారులు భాగస్వాములు కావాలని అన్నారు. విద్య, వైద్య రంగాలలో జిల్లా మెరుగైన స్థానంలో ఉందని అన్నారు.

జిల్లాలో మరోసారి పర్యటించినప్పుడు ప్రముఖులతో పర్యాటక ప్రాంతాలను పరిశీలిస్తానని గవర్నర్ తెలిపారు.

కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ, ఖమ్మం జిల్లా పర్యటనకు విచ్చేసినందుకు రాష్ట్ర గవర్నర్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఖమ్మం, కొత్తగూడెం జిల్లాలో యువకులైన కలెక్టర్లు ఉండటం అదృష్టమని, నాయకత్వంలో జిల్లాలు అభివృద్ధి బాటలో నడుస్తున్నాయని అన్నారు.

ఖమ్మం జిల్లాలో పాలేరు రిజర్వాయర్, బుద్ధ స్తూపం, కిన్నెరసాని, కేటిపిఎస్ మొదలైన అనేక పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని, రాబోయే కాలంలో గవర్నర్ కు అందుబాటులో ఉన్న సమయంలో మరోసారి జిల్లాలో పర్యటించి వీటిని సందర్శించాలని ఎంపీ కోరారు.




కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో డెంగ్యూ, అనీమియా కేసులు అధికంగా నమోదయ్యేవని, గత కొన్ని సంవత్సరాలుగా తీసుకున్న చర్యల వల్ల నేడు గణనీయంగా తగ్గించామని, అనీమియా కేసులను గత మూడు సంవత్సరాలుగా ఆరు వంతుల వరకు తగ్గాయని తెలిపారు. డెంగ్యూ కేసుల నివారణకు జిల్లాలో తీసుకుంటున్న చర్యలను కలెక్టర్ వివరించారు.

జిల్లా ఖమ్మం ఆసుపత్రిలో ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు చేసేందుకు డయాగ్నొస్టిక్ హబ్ ఏర్పాటు చేశామని, పరీక్షలు నిర్వహిస్తున్నామని, జిల్లా వ్యాప్తంగా శాంపిల్స్ కలెక్షన్ కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్ద సెంటర్ ఏర్పాటు చేశామని అన్నారు. ఆరోగ్య మహిళా కార్యక్రమం కింద రాష్ట్రంలోనే అత్యధికంగా ఖమ్మం జిల్లాలో బ్రెస్ట్ క్యాన్సర్, సర్జికల్ క్యాన్సర్ ముందుగానే గుర్తించి అవసరమైన శిక్షణ అందించామని అన్నారు.

జిల్లాలో 1512 ప్రభుత్వ పాఠశాలల్లో 1,53,967 మంది విద్యార్థులు చదువుతున్నారని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా 31 కోట్లతో పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పన పనులు చేపట్టామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని 50 ప్రభుత్వ పాఠశాలల్లో ముందస్తుగా కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేశామని అన్నారు. మధ్యాహ్న భోజన నాణ్యత పరిశీలన, విద్యార్థులకు అవసరమైన గైడెన్స్ అందించేందుకు జిల్లా అధికారులు ప్రతి బుధవారం ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేస్తున్నారని అన్నారు.

గ్రామాలలో ఇంకుడు గుంతల నిర్మాణానికి ప్రత్యేక డ్రైవ్ ఖమ్మం జిల్లాలో అమలు చేశామని అన్నారు. చెత్త నుంచి సంపద సృష్టించే విధంగా క్రమ పద్ధతిలో చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య స్ఫూర్తితో మొక్కల పెంపకం, వాటి సంరక్షణకు జిల్లాలో పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళా సంఘాలకు రుణాలు అందిస్తూ, లాభసాటిగా వ్యాపారాలు నడిపించేలా సంపూర్ణ సహకారం అందిస్తున్నామని అన్నారు. మధిర అసెంబ్లీ నియోజకవర్గం ఎర్రుపాలెం మండలంలో 20 వేల మంది మహిళా సంఘాల సభ్యులతో ఇందిరా మహిళా డైరీ ఏర్పాటు చేశామని అన్నారు. మహిళలతో పాల వ్యాపారం చేయించేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

జిల్లాలో రాబోయే 3 సంవత్సరాలలో మిర్చి సాగు విస్తరణకు, జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రదేశాల్లో మిర్చి చిల్లింగ్ కేంద్రాల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో అధికంగా ఆయిల్ పామ్ సాగు ఖమ్మం జిల్లాలో ఉందని, వరద ప్రభావిత ప్రాంతాల్లో ఆయిల్ పామ్ పంట సాగు ప్రోత్సహిస్తున్నామని అన్నారు.

జిల్లాలో పిల్లల సంరక్షణ కోసం చిన్నారి వినూత్న కార్యక్రమం చేపట్టామని, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, లైంగిక వేధింపులు, డ్రగ్స్, గంజాయి వల్ల కలిగే నష్టాలను పిల్లలకు అర్థమయ్యేలా వివరిస్తున్నామని తెలిపారు.

సెప్టెంబర్ నెలలో భారీ వరదల వల్ల ఖమ్మం జిల్లా ఇబ్బంది పడిందని, 50 వేల ప్రజలు ప్రభావితం అయ్యారని, 38 వేల పైగా ఎకరాల్లో పంట దెబ్బతిందని కలెక్టర్ తెలిపారు. ప్రజలు, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, సిబ్బంది చేసిన కృషి కారణంగా వారం రోజుల్లో వరద ప్రభావిత ప్రాంతాలలో పునరుద్దరణ చేశామని, రికార్డు సమయంలో బాధితులకు నష్ట పరిహారం అందించామని అన్నారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య మాట్లాడుతూ, చెట్లను మనం కాపాడితే చెట్లు మనల్ని కాపాడతాయని అన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వానికి ఆదాయం లభించే విధంగా ఎర్రచందనం, శ్రీ గంధం మొక్కలు పెంచుతున్నామని అన్నారు.

చెట్లు పెంపకానికి ఉపయోగపడే విధంగా హరిత వేతనం పెంచాలని, ఇల్లు ఇప్పించాలని, తాను నాటిన మొక్కలు ఎండిపోకుండా గ్రామాల సిబ్బందితో నీళ్లు పోయించాలని ఆయన జిల్లా యంత్రాంగాన్ని అధికారులను విజ్ఞప్తి చేశారు. నంది అవార్డు గ్రహీత కవి దేవేంద్ర మాట్లాడుతూ, బాల కార్మికులపై రాసిన గీతానికి నంది అవార్డు 2003 సంవత్సరంలో లభించిందని తెలిపారు.సీనియర్ స్టేజ్ ఆర్టిస్ట్ పుతుంబాక శ్రీకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ గత 50 సంవత్సరాలుగా కళాకారుల సంక్షేమం కోసం పనిచేస్తున్నామని, ఖమ్మం జిల్లాలోని పేద కళాకారుల జాబితా రాష్ట్రానికి పంపామని, వారికి దయచేసి కళాకారుల పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. జిల్లాలో ఉన్న నాటక రంగ సంస్థలకు ఆర్థిక సహాయం అందజేయాలని , రాష్ట్ర స్థాయిలో పౌరాణిక నాటక పోటీలను నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు చంద్రమోహన్ మాట్లాడుతూ,1870 వరద ప్రభావిత కుటుంబాలకు గవర్నర్ అందించిన నిధులతో సహాయం అందించామని అన్నారు. 5600 సీనియర్ సిటిజన్ లకు సంవత్సరంలో 111 గ్రామాల్లో పేషెంట్లకు వైద్య సహాయం అందించామని అన్నారు.కాళోజీ అవార్డు గ్రహీత కవి డాక్టర్ సీతారాం మాట్లాడుతూ,లిన్యాక్ చే దేశంలోనే ఏంం రేటింగ్ పొందిన కళాశాలలో తాను అధ్యాపకునిగా పని చేస్తున్నానని అన్నారు. ఎమునూరు రాళ్ళపై గవర్నర్ కు కవిత వినిపించారు.

అనంతరం అంతర్జాతీయ క్రీడాకారిణీ పవిత్రా చారీ, అంతర్జాతీయ సెయిలర్ పి. అఖిల్, స్టేజీ ఆర్టిస్ట్ తాటి కొండల నరసింహా రావు, కేంద్ర సాహిత్య అకాడమీ సభ్యులు కవి ప్రసెన్ సాహిత్య, సీనియర్ ఆర్టిస్ట్ ఎన్. రవి, కవి మువ్వా శ్రీనివాస రావు, వ్యాఖ్యాత, తెలుగు టెక్స్ట్ బుక్ రచయిత కన్నెగంటి వెంకటయ్య, కవి, ఫైవెర్ అప్ ఫ్రంట్ అవార్డు గ్రహీత ఇబ్రహీం నిర్గున్, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పీసర ప్రభాకరరెడ్డి, సీనియర్ డ్యాన్స్ మాస్టర్ ఆచార్య ఎస్. మాధవరావు లతో గవర్నర్ కు తాము సంబంధిత రంగాల్లో అందిస్తున్న సేవల గురించి వివరించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, జెడ్పి సిఇఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, డిఇఓ సోమశేఖర శర్మ, సంబంధిత శాఖల జిల్లా అధికారులు , తదితరులు పాల్గొన్నారు.